W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-7-2025





## వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే డయల్ 100నకు ఫోన్ చేయండి: ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.

05



10

## పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు.




02

## నిరుపేదలకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# 17న రైలు రోకో

## బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి

- ఖమ్మం నుంచే ఉద్యమానికి నాంది
- బోనస్ మోసం చేయడమే రైతు ద్రోహం
- మదన్ లాల్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

ఖమ్మం, మహా



తెలంగాణ ఉద్యమ సంస్కృతికి అక్షరాల రూపమే అయిన ఖమ్మం జిల్లా మరోసారి ప్రజా ఉద్యమాలకు పురోగమన వేదికగా మారుతోంది. వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్మరణ సభలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీసీలకు హక్కులు చేకూర్చే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జూలై 17న రైలు రోకో అనే రూపంలో ప్రజా పోరాటానికి పిలుపునిచ్చిన కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగట్టడమే కాకుండా, బీజేపీ ప్రభుత్వాన్ని రాజ్యాంగ విలువలేంటి? అన్న ప్రశ్న ఎదుర్కొనేలా చేశారు. ఖమ్మం నుంచే ఉద్యమం రాజధానికి మార్గం పడుతుందన్న భావన ప్రజల్లో స్పష్టంగా అలజడి సృష్టిస్తోంది.

09

# నిరుపేదలకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు

## చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు






**ఖమ్మం,మహా:** నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసిల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ఎడమ కాలువ పనులు నిర్లక్ష్యం

**పాలేరు, మహా:** పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణా పనులు నిర్లక్ష్యం చేస్తే సహించేదే లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపర్తి గోవిందరావు,జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి బృందం బుధవారం నాడు పాలేరు వద్ద ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులను పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం లో అకాల



వర్షాలకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ వరదలకు అండర్ టెన్నల్ (యూటీ)కొట్టుకొని పోయి ఆయకట్టు రైతులు తీవ్ర నష్టపోయారని వారు వాపయ్యారు అట్టి యు టీ కాలువ పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం మంజూరు ఇచ్చి పనులను వేగవంతం చేయించకపోవడం వలన ఆయకట్టు రైతులకు మరోసారి సాగర్ జలాలు అందించే అవకాశం లేక ఆయకట్టు రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి, ఉపాధ్యక్షులు బానోత్ రామకోటి, కార్యదర్శులు మేదకంటి వెంకటరెడ్డి,భాగం ప్రసాద్,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,ఏలూరి భాస్కర రావు,మామిడి సుదర్శన్ రెడ్డి,పావులూరి మల్లికార్జున రావు పాల్గొన్నారు

## వర్షాలతో అప్రమంతంగా ఉండాలి



**టేకులపల్లి - మహా:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని జిల్లాలలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నందున, కాలినడకన లేదా వాహనాలతో ప్రయాణించే ప్రజలు అప్రమంతంగా ఉండాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి రాథోడ్ సూచించారు ఉధృత ప్రవాహ ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని తండా బిడ్డలకు హెచ్చరించారు, ఇంటి పరిసర ప్రాంతాల్లో కరెంటు పోల్ ని ముట్టుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని సూచించారు, వర్షాల కారణంగా వరదలు వచ్చినా, ఏ ఇతర సమస్య వచ్చిన స్థానిక ఎమ్మార్వో గారికి, పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లకు సమాచారం అందించాలని కోరారు, ముఖ్యంగా ఏజెన్సీ జిల్లాలలో గోదావరి,కృష్ణా నది పరివాహ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కారేపల్లి, మహా:** రాబోయే రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ అన్నారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను చందు నాయక్ కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల కేంద్రంలో గల కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే సింగరేణి కాలరీస్ సంస్థ నుండి మంజూరు చేపించిన రూ.30 లక్షలతో చేపడుతున్న కళాశాల భవన మరమ్మత్తు పనులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు చేసిన రూ.20.50 లక్షలతో చేపట్టబోయే పనులకు ప్రణాళికల రూపొందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకుల బోధన తీరుపై విద్యార్థులను ఆరా తీశారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డీఐఈఓ రవిబాబు, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ జయరాజు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ ఉన్నారు.

## కారేపల్లి తాసిల్దార్ సంపత్ కుమార్ బదిలీ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం తాసిల్దార్ ఎస్.సంపత్ కుమార్ బదిలీ అయ్యారు. గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి సింగరేణి మండల తాసిల్దార్‌గా ఆయన ఇక్కడికి వచ్చారు. సంపత్‌కుమార్‌ను మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డీఎస్.లోకేశ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు వెలువరించారు. సింగరేణి మండల డీప్యూటీ తాసిల్దార్ కృష్ణయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, మహా:** ఉపాధి సంబంధిత ప్రోత్సాహక (ఈ.ఎల్.ఐ.) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. 99 వేల 446 కోట్ల ఆర్థిక వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించిందని, ఇందులో కోటి 92 లక్షల మంది తొలిసారిగా ఉద్యోగంలో ప్రవేశించే లబ్ధిదారులు ఉంటారని అన్నారు. ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకంలో తొలిసారి ఉద్యోగంలోకి వచ్చేవారికి ప్రోత్సాహకం, యజమానులకు మద్దతు రెండు భాగాలు ఉంటాయని అన్నారు. తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ పథకం ప్రయోజనాలు 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తాయని అన్నారు.

# పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి: నున్నా



**ఖమ్మం సిటీ, మహా:** పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు. పేద, మధ్యతరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్ , .తిరుపతిరావు,నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్ , నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు

# నూతన తహాశీల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాని మండల రేషన్ డీలర్ల సంఘం



**చింతకాని,జూలై2(మహా):** మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల రేషన్ డీలర్ల సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకెళ్ల పాపారావు పర్చగాని తిరుపతిరావు, బండి యాకుబ్, నాగేశ్వరరావు, కిలారు గోపీచంద్, ఎస్.కె యాకుబ్, రామకోటేశ్వరరావు, ఉప్పు గండ్ల నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు ముంపుకు సహాయక చర్యలు



**సత్తుపల్లి, జూలై 2: మహా:** మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరద నీరు భారీగా ఇళ్లల్లో చేరింది. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణకు కాలనీవాసులు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని జె.సి.బి సహాయంతో కాలువ పూడిక తీయించడంతో వరద నీటి తీవ్రత తగ్గింది. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి రమణను కాలనీవాసులు అభ్యర్థించారు.

# పత్తి రైతులు జాగ్రత్త



**కొణిజర్ల, మహా:** కొణిజర్ల మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల ప్రభావంతో భూమిలో అధిక తేమ నెలకొనడం, లోతట్టు భూముల్లో నీరు నిలవడం వంటివి సాధారణంగా కనిపిస్తున్న పరిస్థితులు. మోస్తరు వర్షాల వలన ప్రత్తి మొక్కల పెరుగుదల బాగున్నా, వర్షాలు ఆగకుండా పడటంతో పంటల్లో కొన్ని శిలీంద్ర వ్యాధులు సోకే అవకాశాలు పెరిగాయి. ముఖ్యంగా ప్రత్తి పంటలో సిలిండర్ రోటు, ఫ్యూజేరియం విల్ట్, పారా విల్ట్ వంటి వేరుకుళ్ళ వ్యాధులు తలెత్తే అవకాశముంది.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్తి మొక్క మొదటగా కాస్త వాడిపోయి, ఆ తరువాత పూర్తిగా సున్నంగా మారిపోతుంది. ఈ వ్యాధులు భూమిలో తేమ ఎక్కువగా ఉన్న చోట్లే ఎక్కువగా కనిపిస్తాయి. వేర్లు నల్లగా మారి కుళ్ళిపోతాయి. మొక్కను పెకిలిస్తే వేర్లు గాలికి పట్టకుండా విరిగిపోతుంటాయి. ఇది ఒక మొక్క నుంచి ఇంకొకదానికీ వ్యాపించే లక్షణం కలిగివుండడం వలన, ఒక్కసారిగా వ్యాధి పొలాన్ని పూర్తిగా వత్తేస్తుంది. ఇది పూర్తిగా అదుపులో ఉండదు కాబట్టి, ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం రైతుల బాధ్యతగా నిలుస్తుంది. అలాంటి నివారణ చర్యల క్రమంలో మొదటగా రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు నిలవకుండా చూడాలి. మురుగు నీరు సులభంగా బయటకు వెళ్లేలా కాలువలు తీసుకోవాలి. ఎరువుల విషయంలో జాగ్రత్త అవసరం. ముఖ్యంగా వర్షాకాలంలో యూరియా వాడకాన్ని పూర్తిగా నివారించాలి. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎరువులు, కలుపుమందులు వంటి రసాయనాలను పిచికారి చేయరాదు. వర్షం ఆగిన తరువాత, వేరుకు బలం కలిగించేందుకు నానో డి ఏ పి ను ఎకరాకు ఒక లీటరు చొప్పున, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయడం మంచిది. వేరుకుళ్ళ వ్యాధిని నిరోధించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రాములు), లేదా కార్బెండాజిమ్ (1 గ్రాము), లేదా కార్బెండాజిమ్ మరియు మ్యాంకోజెబ్ మిశ్రమాన్ని (2 గ్రాములు) లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ మందుల్ని వారం వ్యవధిలో రెండుసార్లు నేల బాగా తడిచేలా పిచికారీ చేస్తే, వేరుకుళ్ళ వ్యాధి అదుపులో ఉండే అవకాశముంది. వర్షం ఆగిన తరువాత భూమి కొంతమేర ఆరిన వెంటనే అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గించి మొక్కలను రక్షించవచ్చు. ఈ రోజు కొణిజర్ల మండలంలోని గుబ్బగుర్తి గ్రామంలో ప్రత్తి పంట పరిస్థితిని పరిశీలించిన వ్యవసాయ శాఖాధికారులు రైతులకు పలు సూచనలు అందించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు అధికంగా ఉండే అవకాశమున్నందున, రైతులు పొలాల్లోని మోటార్లను తాకకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. రసాయనాల వాడకంపై కూడా ఈ సందర్భంగా ప్రత్యేకమైన అవగాహన కల్పించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ, అగ్రో రైతుసేవా కేంద్ర అధిపతి కుమ్మరి నాగేశ్వరరావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. వారు వర్షం కారణంగా ఉత్పన్నమైన పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించి, తగిన మార్గదర్శకాలను అందించారు.

# మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్




**ఖమ్మం క్రైమ్, మహా:** పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

# క్రమశిక్షణ అవసరం

## ఖమ్మం నేతల సమన్వయానికి మంత్రి తుమ్మల పిలుపు





**ఖమ్మం, మహా:** రాజకీయాల్లో నిలదొక్కుకోవాలనుకునే ప్రతి నాయకునికి, కార్యకర్తకు అత్యవసరంగా అవసరమయ్యే అంశం క్రమశిక్షణేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ పర్యటనకు సిద్ధమవుతున్న సందర్భంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకత్వం సమష్టిగా దిశానిర్దేశంతో కూడిన సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నాయకుల ఉత్తేజభరిత ప్రసంగాలు, పార్టీలో సమన్వయా భివృద్ధి, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏర్పాటవుతున్న కార్యవర్గాల చర్చలు ప్రధానాంశ మయ్యాయి. బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల గొప్పతనాన్ని ప్రజల దృష్టికి తీసుకురావాలని నేతలు పిలుపు నిచ్చారు. ఖమ్మం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ శ్రేణుల దిశానిర్దేశ సమావేశంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాజకీయ నాయకుడు అని చెప్పుకునే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, విధేయత, సామాజిక బాధ్యత వంటి విలువలపై నిలబడాలని, అప్పుడే ప్రజల్లో విశ్వాసం సంపాదించగలరని" అన్నారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించగా, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు డా.శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ తదితరులు ముఖ్యంగా పాల్గొన్నారు. మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4న హైదరాబాద్ లో జరగనున్న 'జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్' కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని నాయకులు పిలుపు నిచ్చారు. తుమ్మల మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అస్తిత్వం కోల్పోతున్న తరుణంలో కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తోందని, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై తీసుకొచ్చే విమర్శలకు ఎలాంటి ఆధారాలు లేవని విమర్శిం చారు. "ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందు వరుసలో ఉంది. ఈ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదే" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలాన్ని గుర్తు చేస్తూ, "రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ ఖమ్మం నుంచే వచ్చింది. అదే స్ఫూర్తితో ఖర్గే పర్యటనను విజయవంతం చేద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ తదితరులు మాట్లాడుతూ, "జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం ద్వారా దేశానికి బలమైన ప్రజాస్వామ్య సందేశం ఇవ్వబోతున్నాం అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, జిల్లా నాయకులు యర్రం బాలగంగాధర్ తిలక్, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, షేక్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ, డివిజన్, మండల, గ్రామ బూత్ స్థాయి నుండి విచ్చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయ కులు, అనుబంధ సంఘాల ప్రతినిధుల హాజరు ఈ సమావేశానికి వైభ వం చేకూర్చింది. సమన్వయంతో కూ డిన పార్టీ నిర్మాణానికి ఖమ్మం జిల్లానే ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**వేంసూరు, జూలై 2: మహా:** వేంసూర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ అభిమాని కిన్నెర రాము ప్రమాదవశాత్తు గాయాలకు గురయ్యాడు. రాము సత్తుపల్లి పట్టణంలోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆసుపత్రిని సందర్శించి కిన్నెర రామును పరామర్శించారు. తన ఆరోగ్యం పై వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో కూసంపూడి మహేష్, చాంద్ పాషా, అద్దంకి అనిల్, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

# తల్లాడలో వర్షపు నీరు పరిశీలన



**తల్లాడ, మహా:** ఖమ్మం జిల్లా తల్లాడలోని రింగ్ రోడ్డులో ప్రధాన రహదారిపై వర్షపు నీరు భారీగా నిల్వ ఉంటున్నాయి. దీంతో ఈ విషయాన్ని తల్లాడ మండల అధికారులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. బుధవారం ఆ రహదారిని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని నేషనల్ హైవే అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ జి కిరణ్ పరిశీలించి మార్గదర్శకాలు చేశారు. రహదారిలో పారిశుద్ధ్యం ఉండటం వల్లే నీరు నిల్వ ఉంటుందనే అంచనాకు వచ్చారు. వాటిని తొలగిస్తే రహదారి పై నీరు నిలవకుండా పోతాయని పేర్కొన్నారు. వీటిని పరిశీలించేందుకు రేపో మాపో అధికారులు వచ్చి పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ పంచాయతీ ఈవో కృష్ణారావు ఉన్నారు.

# కోదండరాముని వార్షికోత్సవం



**చింతకాని, మహా:** తిమ్మినేనిపాలెం గ్రామంలో కోదండ రాముని దేవాలయం 8వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి, హర్షవర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి బుచ్చిబాబు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,తుల్లూరు ఫరీద్ బాబు, కూచిపూడి సురేష్, మునగాల హనుమంతరావు, గ్రామ పెద్దలు ఆళ్ళ శ్రీనివాసరావు, బద్రి కాశి,నరేష్ బాబు, షేక్ అబ్దుల్ నబీ, భజన బృందం చెరుకూరి రాజ్య లక్ష్మి,లీలావతి, దమ్మాలపాటి రమ,శివకుమారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కవి వీరబాబుకు ఘన సన్మానం

**నేలకొండపల్లి, జులై 2 మహా:** మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిన వీరబాబు ను మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల కవి సామ్రాట్ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...గ్రామీణ ప్రాంతంలో పుట్టిన వీరబాబు అనేక అవార్డులు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతం కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, సూరేపల్లి రవి, బచ్చలకూరి నాగరాజు, భద్రయ్య, మధార్, కడియాల నరేష్, కైలాసపు వెంకటేష్, మేకల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన పాపికొండల విహార యాత్ర



**మహా భద్రాచలం:** ప్రముఖ పర్యాటక ప్రాంతం పాపికొండల విహార యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా గోదావరికి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది.దీంతో గోదావరి పై లాంచిలలో విహరిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని అధికారులు పాపికొండల విహార యాత్రను నిలిపివేశారు. గోదావరికి వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్ళీ పాపికొండల విహార యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. కాగా పాపికొండలను దర్శించడానికి దేశ నాలుమూలల నుండి నిత్యం వేలాదిమంది పర్యాటకులు వస్తుంటారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కోటయ్య జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, జూలై 2 మహా :** సీనియర్ జర్నలిస్ట్ పెంటమళ్ల కోటయ్య జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, రేఖా బద్రి, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, మేకల వెంకటేశ్వర్లు, యడవల్లి నాగరాజు, మారగాని అంజయ్య, కడియాల నరేష్, కె.నాగరాజు, మారగాని నాగయ్య. యడవల్లి అనిల్, తోళ్ల సురేష్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు బయటికి తీస్తున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్



**మధిర జూలై 2 మహా:** ఈరోజు డిప్యూటీ ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు న్యూ లక్ష్మీపురం గ్రామంలో ముత్యాలమ్మ గుడి దగ్గర ప్రధాన రహదారిపై జెసిబి ద్వారా వర్షపు నీరు బయటికి తీస్తున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ కిసాన్ సెల్ ల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య ,రఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శ్రీనివాసరావు గడ్డం బాబు రెండో జోన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ల మహమ్మద్ ఎస్డి నాగుల్ మీరా అల్లాడి ప్రసాద్ పంచాయతీ సిబ్బంది మరియు న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ బ్యాంకులపై అకస్మిక తనిఖీలు



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో రక్తబ్యాంకుల నిర్వహణ తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జూలై రెండవ తేదీన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మమత వైద్య కళాశాల రక్తబ్యాంక్‌తో పాటు శివ, సిరి, విజయశ్రీ రక్తబ్యాంకులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బీ. కళావతిబాయి, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, కార్యక్రమ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఔషధ తనిఖీ అధికారి అనిల్ కలిసి పరిశీలించారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు రక్తబ్యాంక్ నిర్వహణలో పాటించవలసిన నిబంధనల గురించి వివరంగా సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్ లేకుండా రక్తబ్యాంక్ నిర్వహించరాదని, నిపుణులైన వైద్యులు, శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. రక్తదాతల పూర్తి వివరాలు, వారి ఆరోగ్య సమాచారం వ్రాతపూర్వకంగా నమోదు చేయాలని సూచించారు. రక్త సేకరణ, నిల్వ, పరీక్షలు నిర్వహించే గదులు పరిశుభ్రంగా ఉండాలి. తగిన వెలుతురు, నీటి వసతి ఉండాలి. చేతులు కడుక్కునే ఏర్పాటు ఉండాలి. వ్యర్థాల నిర్వహణ విధానం చట్టబద్ధంగా అమలవ్వాలి. రక్త సేకరణకు వాడే పరికరాలు శుద్ధమైనవై ఉండాలి. ఒకే రక్తబ్యాగ్‌కు ప్రత్యేక సంఖ్య, సేకరణ తేది, గడువు తేది స్పష్టంగా ముద్రించాలి. రక్త సేకరణ ముందు మానవ నశ్వర వ్యాధులపై పరీక్షలు నిర్వహించాలి. అందుకు అవసరమైన పరికరాలు, సాంకేతిక నిపుణులు ఉండాలి. రక్త నిల్వ ఉష్ణోగ్రత రెండు డిగ్రీల నుంచి ఆరు డిగ్రీల మధ్య ఉండాలి. ఉష్ణోగ్రత పరిశీలన కోసం ప్రత్యేక పరికరాలు, హెచ్చరిక వ్యవస్థ ఉండాలి. ప్లాస్మా, ప్లేట్లెట్లు, పూర్తి రక్తాన్ని వేర్వేరుగా నిల్వ చేసే ఏర్పాట్లు అవసరం. రక్తబ్యాంక్ శీతకరణి పరికరాలు, రక్తపరీక్ష యంత్రాలు, గమనికా పరికరాలు పనికిరానివిగా ఉండరాదు.




# వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసరమైతే డయల్ 100నకు ఫోన్ చేయండి: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 2 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉద్ధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సీఎంఆర్ఎఫ్ పంపిణి చేసిన ఎంపీ

**కారేపల్లి, మహా :** కారేపల్లికి చెందిన ఎల్లంకి మ్యాగీ కుటుంబసభ్యులకు సిఎంఆర్ఎఫ్ క్రింద మంజూరైన చెక్‌ను బుధవారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అందశారు. అనారోగ్యంతో ప్రయివేటు వైద్యం చేయించుకున్న ఎల్లంకి మ్యాగీ సిఎంఆర్ఎఫ్ కోసం ఎంపీ రఘురామిరెడ్డి కి దరఖాస్తు చేసుకోగా ఎంపీ సిపార్స్‌తో సీఆర్ఎఫ్ మంజూరైంది. చెక్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, తొగరు శ్రీను, షేక్ మజీద్, బాధితులు ఎల్లంకి పిచ్చయ్య పాల్గొన్నారు.



## వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది

# అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం, జూలై 2 (మహా): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో, లేదా ఆర్డీవో కార్యాలయాల్లో , ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరదలకు సంభందించి విపత్కర పరిస్థితుల్లో కొత్తగూడెం కలెక్టరేట్ 08744 - 241950 , కలెక్టర్ కార్యాలయ వాట్సాప్ 9392919747, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం 08743 - 232444, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ వాట్సాప్ 9347910737 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు సూచించారు.**

## కృష్ణయ్యను పరామర్శించిన ఎంపీ సహాయం



కూసుమంచి, జూలై 2, మహా: మండలంలోని చేగొమ్మ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల కాలంలో కొండపర్తి కృష్ణయ్య(సురేష్ తండ్రి) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొంది తదుపరి తన స్వగృహంలో మందులు వాడుతూ విశ్రాంతి తీసుకొంటున్న కొండపర్తి కృష్ణయ్యను బుధవారం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరామర్శించి, ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.అనంతరం వెల్లి లక్ష్మి నారాయణ దశదిన ఖర్మలో పాల్గొని,మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. తౌలుత భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపి, సానుభూతిని ప్రకటించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు,నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండపర్తి సురేష్ ఎంపీ రఘురాం రెడ్డి తో విన్నవిస్తూ చేగొమ్మ గ్రామంలో అనేక వీధులలో సరైన రోడ్లు లేక ప్రజలు నడవటానికి ఇబ్బందిగా ఉందని, సైడ్ డ్రైన్స్ లేవని మీరు ఈ గ్రామంలో నడయాడిన ప్రాంతాన్ని మీ నిధుల (ఎంపీ ) ద్వారా అభివృద్ధి చేయాలని ఆయన దృష్టికి తేగా వెంటనే స్పందించి గ్రామంలో కొన్ని వీధులకు సీసీ రోడ్లు మంజూరు కొరకు నిధులు తప్పకుండా కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలంతా కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు



నేలకొండపల్లి, జూలై 2 మహా: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ ని కోరుకుంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో తెలంగాణ జాగృతి నాయకురాలు అనిత తండ్రి నల్లబోతు నరసింహారావు ఇటీవల మృతి చెందాడు. కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతి ని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్ల తో మాట్లాడారు... తెలంగాణ లో కాంగ్రెస్ హామీలు అమలు చేయటంతో విఫలం కావటంతో ప్రభుత్వం పై వ్యతిరేకత కనిపిస్తుందని అన్నారు. –అందుకే ప్రతీ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 90 మంది కి పైగా విద్యార్థులు చనిపోయారని అన్నారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టు తేళ్ల శ్రీనివాస్‌కు పితృవియోగం



కారేపల్లి, మహా : కారేపల్లికి చెందిన ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్ తండ్రి గేటుకారేపల్లికి చెందిన తేళ్ల వెంకటేశ్వర్లు(93) బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించటంతో మృతి చెందాడు. ఆయనకు భార్య తేళ్ల రాములమ్మ, ఇద్దరు కుమారులు తేళ్ల శ్రీనివాస్, హెూంగార్డు తేళ్ల వీరనాగేశ్వరరావు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌లు ఫోన్‌లో పరామర్శించారు. తేళ్ల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, దమ్మాలపాటి ప్రసాద్, కారేపల్లి మండల జర్నలిస్టులు సందర్శించి నివాళ్ళ ఆర్పించారు. నివాళ్లుఆర్పించినవారులో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, సహాయకార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మినారాయణ, అనంతారావు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, ముక్కా వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యదర్శి బోల్లు హన్మంతరావు తదితరులు ఉన్నారు.

## వరి విత్తనాలను వెదజల్లిన అగ్రికల్చర్ ఏఓ



కూసుమంచి, జూలై 2, మహా: కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలోని అసమేకల వీరభద్రం అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఆమె వరి గింజలను వెదజల్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఇంకా నార్లు పోసుకొని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# సింగరేణి తహసీల్దార్ బదిలీ



**కారేపల్లి, మహా :** సింగరేణి తహసీల్దార్ సోమనబోయిన సంపత్‌కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న సింగరేణి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ సుమారు 17 నెలలు పాటు తహసీల్దార్‌గా బాధ్యతుల నిర్వహించి సోంత జిల్లా మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. తహసీల్దార్ బదిలీ కావటంతో సింగరేణి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



**కారేపల్లి, మహా :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కోసం ఈనెల 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గంటున్నట్లు కారేపల్లి మండల మధ్యాహ్న భోజన వర్కర్లు బుధవారం సమ్మెనోటీస్ ఇచ్చారు. బుధవారం ఎంఈవో జయరాజును కలిసి 9వ తేదిన సమ్మెలో పాల్గంటున్నామని తెలియజేశారు. ఈసందర్బంగా సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించటం లేదన్నారు. కార్మికల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ల పేరుతో పని గంటలు పెంచే విధానాలను తీసుకవస్తుందన్నారు. కేంద్ర విధానాలపై కార్మికులు గట్టి వ్యతికతను తెలియజేయటానికి ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్‌నాయకురాలు మంగతాయి, విక్టోరియ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వితరణ



కారేపల్లి, మహా : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ 50కేజీల బియ్యంను వితరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే అందించిన బియ్యం ను నాయకులు అమీర్ కుటుంబానికి గురువారం అందజేశారు. ఫోన్‌లో అమీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు బడ సెత్రాం, సీపీఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, మాజీ ఎంపీటీసీ వేల్పుల ధనరాజ్, నాయకులు చెరుకూరి నర్సయ్య, రెడ్డబోయిన రవి, ఎండి రియాజ్, అమల, లావుడియా కిషన్, నూకల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా గురుకుల పాఠశాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**కామేపల్లి జూలై 2 మహా:** తెలంగాణ రాష్ట్రంలో కస్తూరిభా గాంధీ,గురుకుల పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని పాత లింగాల కస్తూరిభా గురుకుల పాఠశాలలో ప్రహరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాంధీజీ ఆశయాలు కొనసాగాలని దృఢ సంఖల్పంతో కస్తూరిబా గాంధీ పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అందుకు అనుగుణంగా విద్యార్థుల్ని మేధస్సు చైతన్యవంతులుగా తయారు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు, నేటి సమాజంలో గ్రామాల అభివృద్ధి జరగాలంటే గ్రామాలలో విద్యార్థులు విద్య అభ్యసిస్తేనే సమాజాభివృద్ధి ముందుకు సాగుతుందని సూచించారు, తెలంగాణ రాష్ట్రంలో కస్తూరిబా గాంధీ విద్యార్థులకు మెరుగైన నన్యతమైన ఆహారం అందించడంతోపాటు విద్య,నేర్పడంతో పాటు సమాజంలో బతకడం పై పాఠాలు నేర్పిస్తుంది సూచించారు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య,ప్రత్యేక అధికారి స్వాతి, సిబ్బంది జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి కొత్తగూడెం ఏరియా 109 శాతం ఉత్పత్తి

## 37.40 లక్షల టన్నులకు గాను 38.29 లక్షల టన్నుల ఉత్పత్తి

## కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 2 (మహా):** కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం జూన్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.27 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.23 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 37.40 లక్షల టన్నులకు గాను 38.29 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని మరియు రోడ్డు మరియు రైల్ ద్వారా 13.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 41.94 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని అలాగే నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మీడియా సమావేశంలో తెలియజేసారు.కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 668 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించామని, మరియు 72 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించామని, ఒకరికి నెలవారి భృతి మంజూరు చేసామని, గత ఆర్థిక సంవత్సరం(2024-25) లో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 315 దరఖాస్తులకు గాను 60 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగిందని, మిగిలిన 255 మందికి సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంతో ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి ఎం. రమేష్, డిజిఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, డివై పిఎం హరీష్ గోవర్ధన, సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



**కామేపల్లి, జూలై 2 మహా:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంక్షేమమే కాంగ్రెస్ అడ్రస్ అని గుర్తుంచుకోవాలని , దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, లు అన్నారు.బుధవారం తాళ్ళ గూడెం , పాత లింగాల రాయిగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారో అనే భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,  నాయక్, , ఆలెం రవి,గోపిరెడ్డి ,కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ ఏసీపి, రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్, మహా:** ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నూతన కార్యాలయం మరియు ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ఏసీపిలు తిరుపతిరెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.



# ప్రయాణికులతో ఆటలాడుతున్న ఆర్టీసి డియం

## ప్రయాణ ప్రాంగణంలో పెట్రోలు బంకుల కు అనుమతులు

### ప్రజా ఆస్తులపై కన్నేసిన ఆర్టీసీ.. అక్కరకు రాని బస్టాండ్‌తో ప్రజల ఇక్కట్లు

### నిద్రావస్థలో స్థానిక ప్రజా ప్రతినిధులు .. బస్టాండ్ కావాలంటూ దీక్షలు చేపట్టిన యువత

**దమ్మపేట ,జూలై 2 మహా :** ప్రజల అవసరాలను తీర్చాల్సిన ఆర్టీసీ సంస్థ వాణిజ్య రంగం వైపు ఆసక్తి కనబరుస్తుంది. ప్రజా ఆస్తులపై కన్నేసి , స్వార్ధ లాభార్జనకు తెరతీసింది. ప్రయాణీకులతో ఆటలాడుతూ ,ప్రజలను చిన్న చూపు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సత్తుపల్లి ఆర్టిసి డియం తీరుపై దమ్మపేట మండల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. సత్తుపల్లి నుండి అశ్వారావుపేట వైపు ప్రధాన రహదారిపై వెళ్ళే బస్సులను రెండు కిలోమీటర్ల లోనికి ఉన్న దమ్మపేట మండల కేంద్రానికి మళ్ళించగ పోగా , నిరుపయోగంగా బస్టాండ్ ను మార్చిన ఘనత సత్తుపల్లి ఆర్టీసీ కే దక్కుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. బస్టాండ్ లోనికి బస్సులను పంపాలని కొన్ని నెలలుగా ఆర్టీసీ డియం కు వినతులు సమర్పించినప్పటికి స్పందించలేదని విమర్శలు చేస్తున్నారు. క్రొత్తగా బస్టాండ్ ఆవరణలో బంక్ ఏర్పాట్లు ను నిరసిస్తూ మండల యువత రిలే నిరాహారదీక్ష లకు పూనుకున్నారు. నేటికి నాలగవ రోజు కూడా ,వర్షాన్ని సైతం లెక్క చేయకుండా దీక్షలు చేస్తున్న పలువురిని మండల ప్రజలు స్వాగతిస్తున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా అసలే బస్టాండు లోకి బస్సులు రాక ప్రజలకు ఇబ్బందులు పడుతుంటే , ప్రయాణీకులకు అక్కరకు రాని పెట్రోలు బంక్ ఎందుకు నిర్మాణం చేపడుతున్నారో అర్ధం కాని పరిస్థితి ఉందన్నారు. మండల కేంద్రం మొత్తం మూడు కిలోమీటర్ల పొడవులో ఉంటుంది. దానికి ఇప్పటికే మూడు పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ లు నిర్మించారు. వాటికే వినియోగదారులు లేక బంక్ యాజమాన్యాలు



అప్పుల ఊబిలో కూరుకుపోతే , ప్రధాన సెంటర్లో ఉన్న గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ కు ఎదురుగా మరొక ఆర్టీసీ ఫిల్లింగ్ స్టేషన్ ఎందుకని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. బస్టాండ్ ఆవరణ పరిపూర్ణంగా శుభ్రపరిచి ,ప్రతి బస్సును మందరపల్లి నుండి దమ్మపేట కు మరల్చ గలిగితే దాని వలన వచ్చే ఆదాయం రెట్టింపుగా ఉంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రహదారిపై మందలపల్లి వద్ద బస్టాండ్ ఉంది. ఆ బస్టాండ్ కు ప్రతి బస్సు వెళుతుంది . అక్కడ జన సమూహం కూడా ఉంటారు. పైగా హైవే పై ఒకే ఒక్క పెట్రోలు బంక్ ఉంది. దాదాపుగా ఇరుప్రక్కల 12 కి.మీ. ల దూరం వరకు బంక్ ఎక్కడా లేదు. అట్టి ప్రాంతంలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే సమంజసంగా ఉంటుంది కానీ ,ప్రజలకు ఉపయోగ పడాల్సిన బస్టాండ్ ను పెట్రోలు బంక్ గా మారిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు.




### పెట్రోలు బంక్‌ను ఆదరించేదే లేదు

ప్రజలకు సుముఖంగా లేకుండా పెట్రోలు బంక్ ను నిర్మాణం చేసినట్లైతే ఆ బంక్ ను ప్రజలు ఆదరించేదే లేదన్నారు. ప్రజాభిష్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న బంక్ ను అభివృద్ధి చెందకుండా అడ్డుకోవడానికైనా సిద్దంగా ఉంటామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.


### కలక్టరేట్‌లో ఫిర్యాదు

బంక్ నిర్మాణాలు నిలిపివేయాలని స్థానిక నాయకులు కొందరు ఇప్పటికే భద్రాద్రి జిల్లా కలక్టర్ జితేష్ వి పాటిల్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణాన్ని నిలిపి వేసి ,బస్ లను దమ్మపేట బస్టాండ్ లోకి తీసుకురావాలని కోరారు.

### అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

బంక్ నిర్మాణానికి అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ను జారీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మూడు బంక్ లకు ఇప్పటికే పట్టణంలో అనుమతులు ఇచ్చి ,జనాభా ప్రాతిపదికన చూసినా గానీ నాలుగు బంక్ లు ఎలా ఇస్తారని అధికారులు పై ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పంచాయతీ కి కనీసం చిత్తశుద్ధి లేదని ,ప్రజలకు ఉపయోగ పడే బస్టాండ్ కు ఎందుకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా బస్టాండ్ ఆవరణలో బంక్ ను నిలిపివేయాలని పట్టుదలతో స్థానికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## వరదలపై ముందస్తు ఏర్పాట్లు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టింది. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి అక్కడ బోట్లను సిద్ధం చేసింది. బోట్లపై ట్రైల్ రన్ నిర్వహించి, రెస్క్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ఖమ్మంలో ప్రీ-మాన్సూన్ చర్యలపై సమీక్ష



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రీ–మాన్సూన్ చర్యలు, శానిటేషన్ పనులపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీల శుభ్రత పనులు పూర్తిచేయాలని, నీరు నిలిచే పరిస్థితి లేకుండా సిల్ట్ తొలగింపుపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీధిలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వరదల ప్రమాదం ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు పై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని, చెత్త పేరుకుపోకుండా శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## 40 మంది ఖమ్మం కళాకారుచే అద్భుతంగా ప్రదర్శించిన శకుని 2.0 నాటకం



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం లో , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు యూనిట్ థియేటర్ సంయుక్త నిర్వహణలో ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన డైరెక్టర్, రైటర్ ,యాక్టింగ్ ట్రైనర్ చిన్న గంతోటి ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఆరు సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వారి వరకు 40 మంది విద్యార్థులు ఉచిత శిక్షణ పొంది మొట్టమొదటి ప్రదర్శన గా , శకుని 2.0 అనే అద్భుతమైన నాటకం , సినిమాటిక్ లెవెల్ లో ప్రదర్శించడం జరిగింది , భయానక దృశ్యాలు, యమధర్మరాజు ప్రవేశం, బోనాల జాతర, అమ్మవారి ఆగమనం, ముఖ్యంగా కథ ప్రతినాయకుడు పాత్ర, మరియు చిన్నపిల్లల ఆహార్య హావాభావాల సన్నివేశాలు, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినవి, చివరి దశలో కళాక్షేత్రంలో పవర్ కట్ అయినా సరే ప్రేక్షకులు మొబైల్ ఫోన్ లైట్లు వేసి , ఆ వెలుగులో లాస్ట్ సీన్ వరకు నిలబడి వీక్షించి, నటులను అభినందించటం గొప్ప విశేషం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మామిడి హరికృష్ణ గారిని ఆహ్వానించగా , స్థానిక కళాసంస్థల ప్రముఖులు, కళాపోషకులు , అధిక సంఖ్యలో ప్రేక్షకులు విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది.

## ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో సీఐల బదిలీలు

**ఖమ్మం, మహా.:** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు వ్యవస్థలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. సుదీర్ఘ విశ్లేషణల తర్వాత కొంతమంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా బదిలీల్లో ముఖ్యంగా మహిళా స్టేషన్, సత్తుపల్లి, మధిర పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారుల్ని స్థానచలనానికి గురిచేయడం గమనార్హం.ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో సీఐగా కొనసాగుతున్న టి.శ్రీహరిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. కాగా, ఇప్పటివరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐని పదవి నుంచి తీసి, హెచ్‌సిఎం పోలీస్ రేంజ్‌కు చెందిన ఇంటెలిజెన్స్ జనరల్ (ఐజీ) కార్యాలయానికి అటాచ్ చేశారు. ఖాళీ అయిన ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ పదవికి చిట్టిబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# జూలై 17న రైలు రోకో

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి
- ఖమ్మం నుంచే ఉద్యమానికి నాంది
- బోనస్ మోసం చేయడమే రైతు ద్రోహం
- మదన్ లాల్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ఖమ్మం, మహా:** తెలంగాణ ఉద్యమ సంస్కృతికి అక్షరాల రూపమే అయిన ఖమ్మం జిల్లా మరోసారి ప్రజా ఉద్యమాలకు పురోగమన వేదికగా మారుతోంది. వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్మరణ సభలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీసీలకు హక్కులు చేకూర్చే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జూలై 17న రైలు రోకో అనే రూపంలో ప్రజా పోరాటానికి పిలుపునిచ్చిన కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగట్టడమే కాకుండా, బీజేపీ ప్రభుత్వాన్ని రాజ్యాంగ విలువలేంటి? అన్న ప్రశ్న ఎదుర్కొనేలా చేశారు. ఖమ్మం నుంచే ఉద్యమం రాజధానికి మార్గం పడుతుందన్న భావన ప్రజల్లో స్పష్టంగా అలజడి సృష్టిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ఉద్యమబాటలోకి అడుగుపెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలులోకి తేవాలని డిమాండ్ చేస్తూ జూలై 17న రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం లో విలేకరులతో స్పష్టం చేశారు. "ఒక్క బీసీ బిడ్డను కూడా విడిచిపెట్టకూడదు %-% ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ముందుకొచ్చి, కేంద్రాన్ని వణికించేలా చేయాలి" అంటూ ప్రజలను ఉద్దేశించి ఆమె పిలుపునిచ్చారు. బీసీల హక్కుల సాధన కేవలం నినాదాల్లో కాదు, చర్యల్లోనూ చాటాలి అని కవిత స్పష్టం చేశారు. "కేంద్ర ప్రభుత్వానికి తగిన ఒత్తిడిని కలిగించాలంటే ప్రజలు రైళ్లు ఆపాలి, ఉద్యమాల వేడి పెంచాలి. అప్పుడే ఢిల్లీలోని రాగిల గోడలు కదల్తాయి. ఆ కోసం ఖమ్మం నుంచే ప్రళయ ఘంటికలు మోగిస్తున్నాం" అంటూ ఆమె ఆకళింపు వెల్లగక్కారు.

### కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు

పెండింగ్ హామీల మాయాజాలంతో ప్రజల ను మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. "బోనస్ ఇస్తామని చెప్పి... వడ్లు వేయమని చెప్పి... చివరికి బోనస్ పేరుతో బోగస్ చేశారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఇది!" అంటూ విమర్శల వర్షం కురిపించారు. వడ్ల కొనుగోలులో మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని, ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా స్పందించక పోవడం దారుణమని అన్నారు. "ఇది రైతు ప్రేమ కాదు... ఎన్నికల లబోదిబో" అని తేల్చారు.

### రామచంద్రరావుకి కవిత ఛాలెంజ్

బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుపై ఆమె గళం ఎత్తారు. "తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లు కేంద్రం ఎందుకు ఆమోదిం చదు? రాష్ట్ర బీజేపీ నేతలు ఏమి చేస్తున్నారు? ఒక బీసీ నేతగా రామచంద్రరావు చొరవ చూపకపోతే ఇది వారి ప్రజాపక్షత్వానికి మచ్చ.

### రాజ్యాంగ ఉల్లంఘన - కేంద్రంపై బహిరంగ విమర్శ

తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని కొన్ని గ్రామాలను కేంద్రం వేరుచేసిందని, ఇది ఆర్టికల్ 3కి వ్యతిరేకంగా జరిగిందని ఆమె ఆరోపించారు. "రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన కేంద్రాన్ని ప్రశ్నించేది బీఆర్ఎస్ మాత్రమే" అంటూ ఆమె పేర్కొన్నారు.

### ఉద్యమానికి మార్గదర్శనం

వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి ప్రకటించిన కవిత, "ఇది ఖమ్మం జిల్లాకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. మదన్‌లాల్ కుటుంబానికి మేము శాశ్వతంగా అండగా నిలుస్తాం" అన్నారు. అదే వేదికపై బీఆర్ఎస్ జెండా మళ్లీ ఎగిరేలా వైరాలో ఉద్యమ పునాదులను ఆమె నూరిపోశారు.

### ప్రజా ఉద్యమానికి బహుళ మద్దతు

ఈ రైలు రోకోకు సీపీఐ (ఎంఎల్), ఆర్. కృష్ణయ్య వంటి నేతలు, సంఘాలు మద్దతు తెలిపారని కవిత తెలిపారు. "ఏక్ ఆర్ దక్క -బీసీ బిల్లు పక్కా" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమా న్ని విస్తరించనున్నట్టు వెల్లడించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగే రైలు రోకోలో ఖమ్మం మీదుగా ఢిల్లీ వెళ్లే ఒక్క రైలు కూడా కదలకూడదని స్పష్టం చేశారు.





# పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ

**ఖమ్మం, మహా:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం-ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో అర్హులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు పాల్గొన్నారు.